నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## చీతా పరిరక్షణ కేంద్రం

చీతా పరిరక్షణ పెంపక కేంద్రాన్ని గుజరాత్‌లోని బన్ని గడ్డి భూముల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర జూ ప్రాధికార సంస్థ అనుమతి ఇచ్చింది.

**హైబ్రిడ్ కోర్టు:** న్యాయ వ్యవస్థ ఆధునికీకరణలో భాగంగా ఢిల్లీ కోర్టులో ‘పైలట్ హైబ్రిడ్ కోర్టు’ను ప్రవేశపెట్టారు. కృత్రిమ మేధ సాంకేతికతతో ఇది పని చేస్తుంది. స్పీచ్ టు టెక్స్ట్ సౌకర్యం ఇందులో ఉంది. అంటే ప్రత్యక్షంగా మాట్లాడింది ప్రింట్ రూపంలో అందుబాటులోకి వస్తుంది. కావాల్సిన భాషలో కూడా ఇది నేరుగా తర్జుమా అవుతుంది.

# కేంద్ర ఆర్థిక సర్వే 2023-24

- ఆర్థిక సర్వేను బడ్జెట్‌కు ముందు రోజు పార్లమెంటులో ప్రవేశ పెడతారు.
- గడిచిన ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక స్థితిగతులు రాబోయే కాలంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనావేసి చెప్పేది ఆర్థిక సర్వే.
- ఆర్థిక సర్వేను కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారుని నేతృత్వంలో రూపొందిస్తారు.
- ప్రస్తుత కేంద్ర ప్రధాన ఆర్థిక సలహాదారుడు- అనంత నాగేశ్వరన్
- 2024, జూలై 22న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను పార్లమెంటుకు సమర్పించారు.
- బడ్జెట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించేది ఆర్థిక సర్వే. దేశ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. ఆర్థిక సర్వే దేశ ఆర్థిక పరిస్థితులు కాకుండా వ్యవసాయ, పారిశ్రామిక, సేవ రంగాల్లో ఉత్పత్తి జాతీయాదాయంలో వివిధ రంగాల వాటాను తెలియజేస్తుంది. ఎగుమతులు, దిగుమతులు, ద్రవ్యోల్బణం, విదేశీ మారకపు నిల్వలు మొదలైనవాటి గురించి తెలియజేస్తుంది.
- మొదటి ఆర్థిక సర్వేను 1950-51లో సమర్పించారు. 1950-51 నుంచి 1963-64 వరకు సాధారణ బడ్జెట్‌తో కలిపి ప్రవేశ పెట్టేవారు. 1964-65 నుంచి బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశ పెడుతున్నారు.

### ముఖ్యాంశాలు

**జీడీపీ వృద్ధి రేటు**
- 2020-21- -5.8 శాతం (రుణాత్మకం)
- 2021-22- 9.7 శాతం
- 2022-23- 7 శాతం
- 2023-24- 8.2 శాతం
- 2024-25- 6.5 శాతం నుంచి 7 శాతం

**జీడీపీలో కోశ లోటు శాతం**
- 2020-21- 9.2 శాతం
- 2021-22- 6.7 శాతం
- 2022-23- 6.4 శాతం
- 2023-24- 5.6 శాతం

**విదేశీ మారక నిల్వలు**
- 2020-21- 570 (యూఎస్ బిలియన్ డాలర్లు)
- 2021-22- 607.3 (యూఎస్ బిలియన్ డాలర్లు)
- 2022-23- 578.4 (యూఎస్ బిలియన్ డాలర్లు)
- 2023-24- 646.7 (యూఎస్ బిలియన్ డాలర్లు)

**ఆహారధాన్యాల ఉత్పత్తులు**
- 1950-51- 52.4 మిలియన్ టన్నులు
- 2018-19- 235.2 మిలియన్ టన్నులు
- 2019-20- 297.5 మిలియన్ టన్నులు
- 2020-21- 310.7 మిలియన్ టన్నులు
- 2021-22- 315.7 మిలియన్ టన్నులు
- 2022-23- 329.1 మిలియన్ టన్నులు
- 2023-24- 328.9 మిలియన్ టన్నులు

**మూలధన వ్యయం జీడీపీలో (శాతాల పరంగా)**
- 2020-21- 2.1 శాతం
- 2021-22- 2.5 శాతం
- 2022-23- 2.7 శాతం
- 2023-24- 3.2 శాతం

**పన్నుల వాటా**
- 2023-24 సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల వాటా- 55 శాతం
- 2023-24 సంవత్సరంలో పరోక్ష పన్నుల వాటా- 45 శాతం

**ఇతర అంశాలు**

- 2023-24 ఆర్థిక సర్వే ప్రకారం కేంద్ర ప్రభుత్వం 81.4 కోట్ల మందికి ఉచితంగా ఆహారధాన్యాలను అందిస్తుంది.
- షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ రూ.164.3 లక్షల కోట్ల పరపతి పంపిణీ.
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశానికి రెమిటెన్స్ ద్వారా 120 బిలియన్ డాలర్లు వచ్చాయి.
- 2023-24 పారిశ్రామిక వృద్ధి రేటు- 9.5 శాతం
- 2023-24 జాతీయ రహదారి నిర్మాణ వేగం రోజుకు 34 కి.మీ.
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో కరెంట్ ఖాతా లోటు- 0.7 శాతం (జీడీపీలో)
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచ వస్తువుల ఎగుమతుల్లో భారత్ వాటా- 1.8 శాతం
- 2023-24 సంవత్సరంలో సేవల ఎగుమతులు 4.9 శాతం పెరిగాయి.
- 2024, మార్చి చివరి నాటికి జీడీపీ నిష్పత్తి బాహ్యరుణం- 18.7 శాతం
- ఆర్థిక సర్వే 2024-25 ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం నుంచి 7 శాతానికి వాస్తవ జీడీపీ వృద్ధిని అంచనా వేసింది.
- 2023-24లో దేశ వాస్తవ జీడీపీ 8.2 శాతంగా నమోదైంది.
- అడ్మినిస్ట్రేటివ్, మానిటరీ పాలసీల రిటైల్ ద్రవ్యోల్బణం 2022-23లో 6.7 శాతం నుంచి 2023-24లో 5.4 శాతానికి తగ్గింది.
- కొవిడ్-19 తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ క్రమబద్ధమైన పద్ధతిలో కోలుకుంది. 2023-24లో వాస్తవ జీడీపీ 2019-20లో దాని స్థాయి కంటే 20 శాతం ఎక్కువగా ఉంది. ఈ ఘనత చాలా కొద్ది ప్రధాన ఆర్థిక వ్యవస్థలు మాత్రమే సాధించాయి.
- దేశ బ్యాంకింగ్, ఆర్థిక రంగాలు 2023-24లో అద్భుతమైన పనితీరును ప్రదర్శించాయి. ఆర్‌బీఐ ఏడాది పొడవునా స్థిరమైన పాలసీ రేటును కొనసాగించింది. మొత్తం ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది.
- ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) 2023-24లో పాలసీ రెపోరేటు 6.5 శాతం వద్ద యథాతథ స్థితిని కొనసాగించింది.
- దేశం రాబోయే దశాబ్దంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బీమా మార్కెట్లలో ఒకటిగా అవతరించడానికి సిద్ధంగా ఉంది.
- చైనా తర్వాత భారత మైక్రోఫైనాన్స్ రంగం ప్రపంచంలో రెండో అతిపెద్దది.
- కేంద్ర ప్రభుత్వం ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా ఆర్థిక సర్వే 2023-24లో రిటైల్ ఇంధన ద్రవ్యోల్బణం తక్కువగా ఉంది.
- 2023, ఆగస్టులో దేశీయ ఎల్‌పీజీ సిలిండర్ల ధర దేశంలోని అన్ని మార్కెట్లలో ఒక్కో సిలిండర్‌కు రూ.200 చొప్పున తగ్గించారు. అప్పటి నుంచి ఎల్‌పీజీ ద్రవ్యోల్బణం ప్రతి ద్రవ్యోల్బణం జోన్‌లో ఉంది.



- కేంద్ర పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.2 తగ్గించింది. పర్యవసానంగా వాహనాల్లో ఉపయోగించే పెట్రోల్, డీజిల్ రిటైల్ ద్రవ్యోల్బణం కూడా ప్రతి ద్రవ్యోల్బణం జోన్‌కు తరలింది.
- 2023-24లో ప్రధాన సేవల ద్రవ్యోల్బణం 9 సంవత్సరాల కనిష్టానికి తగ్గింది. అదే సమయంలో ప్రధాన వస్తువుల ద్రవ్యోల్బణం కూడా 4 సంవత్సరాల కనిష్టానికి క్షీణించింది.
- విపరీతమైన వాతావరణ పరిస్థితులు, క్షీణించిన రిజర్వాయర్లు, పంట నష్టం కారణంగా వ్యవసాయ రంగం సవాళ్లను ఎదుర్కొంది. 2022-23లో ఆహార ద్రవ్యోల్బణం 6.6 శాతం ఉండగా 2023-24లో 7.5 శాతానికి పెరిగింది.
- ఐఎంఎఫ్ 2023-24లో ద్రవ్యోల్బణం 4.6 శాతం, 2024-25లో 4.2 శాతం ఉంటుందని అంచనా వేసింది.
- అమృత్‌కాల్ 6 కీలక రంగాలపై ఆధారపడిన వ్యూహం- ప్రైవేట్ పెట్టుబడులను పెంచడం, ఎంఎస్‌ఎంఈల విస్తరణ, వృద్ధి ఇంజిన్‌గా వ్యవసాయం హరిత పరివర్తనకు ఆర్థిక సహాయం, విద్య-ఉపాధి అంతరాన్ని తగ్గించడం, రాష్ట్రాల సామర్థ్యాన్ని పెంపొందించడం
- భారత ఆర్థిక వ్యవస్థ 7 శాతం చొప్పున వృద్ధి చెందాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగాల మధ్య త్రైపాక్షిక ఒప్పందం అవసరం.
- కొత్త సంక్షేమ విధానం ఖర్చుపై రూపాయి ప్రభావాన్ని పెంచడంపై దృష్టి పెండుతుంది. విద్య, ఆరోగ్య సంరక్షణ, పాలనా రంగాలపై డిజిటలైజేషన్ సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేసే ప్రతి రూపాయి బలాన్ని చేకూర్చింది.
- 2017-18, 2023-24 మధ్య నామమాత్రపు జీడీపీ సీఏజీఆర్ వద్ద దాదాపు 9.5 శాతం వృద్ధి చెందింది. సంక్షేమ వ్యయం సీఏజీఆర్ వద్ద 12.8 శాతానికి పెరిగింది.
- అసమానతల సూచిక అయిన గిని గుణకం గ్రామీణ రంగానికి 0.283 నుంచి 0.266, దేశంలోని పట్టణ రంగానికి 0.363 నుంచి 0.314కి క్షీణించింది.
- 34.7 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ కార్డులు రూపొందించారు. ఈ పథకం 7.37 కోట్ల మంది ఆస్పత్రిలో చేరిన వారిని కవర్ చేసింది. 22 మానసిక రుగ్మతలు ఆయుష్మాన్ భారత్-పీఎంజేఏవై ఆరోగ్య బీమా కింద కవర్ చేశారు.
- ఉన్నత విద్య నమోదులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వంటి నిరుపేద వర్గాలతో పెరిగింది. మహిళా నమోదులో వేగంగా వృద్ధి, 2014-15 నుంచి 31.6 శాతం పెరిగింది.
- పీఎం ఆవాస్ గ్రామీణ కింద గత తొమ్మిదేళ్లలో (2024, జూలై 10 నాటికి) పేదల కోసం 2.63 కోట్ల ఇళ్లు నిర్మించారు.
- 2014-15 నుంచి గ్రామ సడక్ యోజన కింద 15.14 లక్షల కి.మీ. రహదారి నిర్మాణం పూర్తయ్యింది (2024, జూలై 10 నాటికి)
- 2022-23లో నిరుద్యోగం రేటు 3.2 శాతం తగ్గడంతో గత ఆరేళ్లలో భారతీయ కార్మిక మార్కెట్ సూచికలు మెరుగుపడ్డాయి.
- పీఎల్ఎఫ్ఎస్ ప్రకారం 45 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయంలో, 11.4 శాతం తయారీలో, 28.9 శాతం సేవల్లో, 13 శాతం మంది నిర్మాణ రంగంలో ఉన్నారు.
- పీఎల్ఎఫ్ఎస్ ప్రకారం యువత (15-29 సంవత్సరాల వయస్సు) నిరుద్యోగం రేటు 2017-18లో 17.8 శాతం నుంచి 2022-23లో 10 శాతానికి తగ్గింది.
- 100 కంటే ఎక్కువ మంది కార్మికులు పని చేస్తున్న ఫ్యాక్టరీల సంఖ్య 2017-18 నుంచి 2021-22 వరకు 11.8 శాతం వృద్ధి సాధించింది. చిన్న కర్మాగారాల కంటే పెద్ద కర్మాగారాల్లో ఉపాధి పెరుగుతుంది.
- 2029-30 నాటికి గిగ్ వర్క్‌ఫోర్స్ 2.35 కోట్లకు విస్తరించవచ్చని అంచనా వేశారు.
- పెరుగుతున్న శ్రామిక శక్తికి అనుగుణంగా వ్యవసాయేతర రంగంలో 2030 వరకు భారత ఆర్థిక వ్యవస్థ ఏటా సగటున 78.5 లక్షల ఉద్యోగాలను సృష్టించాలి.
- వ్యవసాయం, అనుబంధ రంగం గత ఐదేళ్లలో స్థిరమైన ధరల్లో సగటు వార్షిక వృద్ధి రేటు 41.8 శాతం నమోదు చేసింది.
- 2024, జనవరి 31 నాటికి వ్యవసాయానికి పంపిణీ చేసిన మొత్తం రూ.22.84 లక్షల కోట్లు.
- 2024, జనవరి 31 నాటికి బ్యాంకులు 39.4 లక్షల కోట్ల పరిమితిలో 7.5 కోట్ల కిసాన్ క్రెడిట్ కార్డుల (కేసీసీ)ను జారీ చేశాయి.
- 2015-16 నుంచి 2023-24 వరకు పర్ డ్రాప్ మోర్ క్రాప్ కింద దేశంలో 90 లక్షల హెక్టార్ల విస్తీర్ణం మైక్రో ఇరిగేషన్ కింద కవర్ చేశారు.
- 2023-24లో 8.2 శాతం ఉన్న ఆర్థిక వృద్ధికి 9.5 శాతం పారిశ్రామిక వృద్ధి రేటు మద్దతు ఇచ్చింది.
- అనేక రంగాల్లో అంతరాయాలు ఉన్నప్పటికీ రసాయనాలు, ఔషధాలు, యంత్రాలు, రవాణా పరికరాలు వంటి తయారీ రంగం గత దశాబ్దంలో సగటు వార్షిక వృద్ధి 5.2 శాతం పెరిగింది.
- 2021-22లో ప్రపంచ మార్కెట్ వాటాలో భారతదేశ ఎలక్ట్రానిక్ తయారీ రంగం 3.7 శాతంగా అంచనా వేసింది.
- మొత్తం స్థూల విలువ జోడింపు (జీవీఏ) సేవల రంగం సహకారం ఇప్పుడు మహమ్మారికి స్థాయికి చేరుకుంది.
- ప్రపంచ వ్యాప్తంగా 2022లో ప్రపంచ వాణిజ్య సేవల ఎగుమతుల్లో భారతదేశ సేవల ఎగుమతులు 4.4 శాతంగా ఉన్నాయి.
- దేశ సేవల ఎగుమతుల్లో కంప్యూటర్ సేవలు, వ్యాపార సేవల ఎగుమతులు 73 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2023-24 9.6 శాతం వృద్ధిని సాధించింది.
- ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ డెలివరీ చేసిన సేవల ఎగుమతుల్లో దేశం వాటా 2019లో 4.4 శాతం నుంచి 2023లో 6 శాతానికి పెరిగింది.
- 2023-24లో భారతీయ విమానాశ్రయాల్లో నిర్వహించే మొత్తం విమాన ప్రయాణికుల సంఖ్య సంవత్సరానికి 15 శాతం పెరుగుదలతో దేశంలో విమానయాన రంగం గణనీయంగా అభివృద్ధి చెందింది.
- 2023-24లో (కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్ మినహా) ఆదాయాన్ని ఆర్జించే సరకు రవాణా గతేడాది కంటే 2023-24లో 5.3 శాతం పెరిగింది.
- కొత్త లైన్ల నిర్మాణం, గేజ్ మార్పిడి, డబ్లింగ్‌లో గణనీయమైన పెట్టుబడుల్లో రైల్వేలపై మూలధన వ్యయం గత 5 సంవత్సరాల్లో 77 శాతం పెరిగింది.
- పర్యాటక రంగం 2023లో 92 లక్షల మంది విదేశీ పర్యాటకుల రాకపోకలను చూసింది. ఇది 43.5 శాతం పెరుగుదలను సూచిస్తుంది.
- దేశంలో మొత్తం టెలీ సాంద్రత (100 జనాభాకు టెలీఫోన్ల సంఖ్య) 2014, మార్చిలో 75.2 శాతం నుంచి 2024, మార్చిలో 85.7 శాతానికి పెరిగింది. ఇంటర్నెట్ సాంద్రత 2024, మార్చిలో 68.2 శాతానికి పెరిగింది.
- ప్రపంచ బ్యాంక్ లాజిస్టిక్ పనితీరు సూచికలో అంతర్జాతీయంగా భారతదేశ ర్యాంక్ 2018లో 44వ స్థానం నుంచి 2023 నాటికి 38వ స్థానానికి మెరుగుపడింది.

సీఏజీఏ- కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్
పీఎల్ఎఫ్ఎస్- పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

